# సంగం

### ప్రమీలా కుమారి

రంకు మూడు రకాల గొంతుకలు కలిపి "పోతున్నానోయ్!" అంటూ కూత పెట్టింది విశాఖ స్టేషనులోని జనతా ఎక్స్‌ప్రెస్.

"నువ్వు పోయి ఎక్కేసెయ్! టికెట్ తెస్తున్నాను" అన్నాడు విశ్వం. రాజు గబ గబ నడిచి వచ్చేసరికి, ట్రెయిన్ భారంగా ఒక్కొక్క పెట్టెనే ఈడ్చుకుంటూ ముందుకు జరగడం మొదలెట్టింది. నడక వేగాన్ని హెచ్చించి. చేతి కందిన కంపార్ట్‌మెంట్‌లో దూరేసి డోర్ దగ్గరే నుంచొని ప్లాట్‌ఫారం మీదికి చూశాడు రాజు. చేతిలో టికెట్ పట్టుకుని పరుగుపరుగున వస్తూ కనిపించాడు విశ్వం. రాజు చేయి ఊపాడు.

ఒగర్చుతూ సమీపించాడు విశ్వం. టికెట్ రాజు చేతికిచ్చి. ట్రెయిన్‌తోపాటే నడుస్తూ పెట్టెలోకి చూశాడు.

"ఛాన్స్ కొట్టావుపో. ఎన్ని అందమయిన మొహాలా పెట్టెలో! ఒరేయ్, కన్నుగాని మర్చిపోగలవు హైదరాబాదు వెళ్ళేలోగా. వెళ్ళగానే ఒక కార్డు రాసి పడేయి నా మొహాన్ని. ఊరికేకాదు; గుడ్ న్యూస్‌తో!" రాజుకు మాత్రం విన్పించేటట్టు అన్నాడు విశ్వం కళ్ళజోడులోంచి నవ్వుతూ.

"ఈ మాటలతోనేగా నన్ను మ్యాట్నీకి లాక్కుపోయి ట్రెయిన్‌కోసం పరుగు లెత్తించింది!" అన్నాడు రాజు కోపంగా చూస్తూ.

"నామీద కోపం తెచ్చుకుంటే, ఇటీజ్ నో గుడ్! వెనక్కి తిరిగి చూసుకో. నేనెంత మంచివాణ్నో నీకు తెలుస్తుంది. ఉంటాన్రా. బై బై!"

రైలువేగం హెచ్చింది. విశ్వం వెనక్కి ఉండిపోయాడు. ప్లాట్‌ఫారంమీది ఏటికొప్పాక బొమ్మల బండీ, బుక్‌స్టాలూ— టీ, కాఫీలు అమ్మే కుర్రాళ్ళూ, పూలబుట్టలు, కూజాల గుట్టలూ అన్నీ వెనక్కి పోతున్నాయి. ప్యాంట్ జేబులోంచి కర్చీఫ్ తీసి ముఖం తుడుచుకుంటూ వెనక్కి తిరిగి చూశాడు కంపార్టుమెంటులోకి రాజు.

"వెనక్కి తిరిగి చూసుకో" అన్న విశ్వం వాక్యం అర్థమయింది. అసలే మొహమాటస్తుడు. ఏం చెయ్యాలో తోచక అలా నిలుచుండిపోయాడు.

పెట్టెంతా రంగు రంగుల పూలతో నిండిన పూలసజ్జలాగా ఉన్నది. రకరకాల అమ్మాయిలు ఉన్నారు! అందరూ తరుణ వయస్కులు. దేశంలోని అన్ని మతాలూ కనిపించాయి రాజుకి. అందరూ విస్ఫారిత నేత్రాలతో రాజునే చూస్తున్నారు. ఒక్కసారి గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు రాజు.

"ప్లీజ్ టేక్ యువర్ సీట్ మిస్టర్!"

ఆ ఆహ్వానం వచ్చిన వైపు తల తిప్పాడు. గులాబీ రంగు, బుగ్గలకు నవ్వుతో అరుణ వర్ణాన్ని పులుముకున్న నన్ కనిపించింది. పక్కనే కాస్త గోధుమ రంగుగా ఉన్న ఇంకో శాల్తీ కూర్చునివుంది.

"థాంక్యూ!" అంటూ చోటుకోసం చూసుకుంటున్నాడు రాజు. ఇద్దరు ముగ్గురమ్మాయిలు లేచి వెళ్ళి నన్స్ పక్కన కూర్చున్నారు. ఆ చోటులో వెళ్ళి కూర్చున్నాడు. ఆ తరువాత నన్స్‌కి, అతనికి సంభాషణ సాగింది.

"ఈ కంపార్టుమెంట్ మీరు రిజర్వ్ చేసుకున్నారా?" అన్నాడు రాజు వినయంలో కాస్త మందహాసం మిళాయించి.

"అవును." అని జవాబు వచ్చింది.

"క్షమించాలి! రైలు కదిలి పోతూందని కంగారులో ఎక్కేశాను. వచ్చే స్టేషనులో ఇంకో పెట్టె చూసుకుంటాను."

"మరేం ఫర్వాలేదు. మీ గమ్యస్థానం చేరేదాకా మీరు నిస్సంకోచంగా కూర్చోవచ్చు."

మరోసారి ధన్యవాదాలు సమర్పించుకున్నాడు రాజు. సంభాషణంతా ఆంగ్లంలో సాగుతోంది.

విద్యాధిక్యతను స్ఫురింపజేస్తున్న రాజు ఉచ్చారణను గమనించి, "ఆంధ్రా యూనివర్శిటీలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారా?" అని అడిగిందావిడ.

"లేదు. హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్శిటీలో ఎమ్. ఏ. కంప్లీట్ చేశాను. సెలవుల్లో ఫ్రెండ్ని కలుసుకోడానికి వచ్చానీవూరు" అని సమాధాన మిచ్చాడు రాజు.

"ఓ చాలా సంతోషం!" అంటూ సంతోషాన్ని ప్రకటించిందామె. "మేము కూడా అక్కడికే వస్తున్నాము. మా పిల్లలని ఎక్స్‌కరన్‌కి తీసుక పోతున్నాం. చూడవలసిన ప్రదేశాల వివరాలూ అవీ మీకుతెలిస్తే కాస్త చెబుతారా శ్రమ అనుకోకపోతే."

"తప్పకుండా" అన్నాడు రాజు. ఒక్కొక్కటే ప్రశ్నించి అన్ని సంగతులూ తెలుసుకో సాగేరువాళ్ళు. ఓపిగ్గా అన్నిటికీ జవాబివ్వసాగేడు రాజు.

పడమటి కొండలపైనుండి ఎర్రనికాంతి వచ్చి కంపార్ట్‌మెంట్‌లోకి ప్రసరించింది. ఆ వెలుగులో వెలుగై వెలిగే ఈ సుందర యువకుడూ, అతను చెప్పే కబుర్లూ అమ్మాయిలందర్నీ ఆకర్షించాయి కాల్టెక్స్‌లో వెలిగిన దీపాల తోరణాల్ని చూడటం

మానేసి వచ్చి, చుట్టూ గుమిగూడి కుతూహలంగా వినసాగేరు రాజు చెప్పే సంగతులన్నీ.

"మీరు వినడం మంచిదే. మనం వెళ్ళబోయే ప్రదేశాన్ని గూర్చి ఎంత ఎక్కువ తెలిస్తే అంత మంచిది" అంటూ, సిస్టర్స్ అమ్మాయిల్నోసారి హుంషారెక్కించి మళ్ళీ మాటల్లో పడ్డారు. అంతమంది కన్నెపిల్లలు వచ్చి ఎదుట కూర్చోగానే, ఉక్కిరి బిక్కిరయ్యాడు రాజు.

కబుర్లతోనే చీకటి పడింది. పెట్టెలో లైట్లు వెలిగాయి. కాసేపు ఊరుకుని, నన్స్ ఇద్దరూ కళ్ళు మూసుకుని ప్రేయర్‌లో నిమగ్నులయిపోయారు. అమ్మాయిలంతా కూడా ఎవరి స్థానాల్లోకి వాళ్ళు పోయి మౌనంగా కూర్చున్నారు.

ప్రేయర్ అయిపోయాక - మళ్ళీ గోల మొదలయింది. బుట్టలూ, కారియర్లూ విప్పి వాళ్ళు, టిఫిన్లూ తీసి తినడానికి సిద్ధమయ్యారు అందరూ. "వచ్చే స్టేషనులో నేను మీల్సు తీసుకుంటాను" అంటున్నా వినకుండా, బలవంతంగా రాజును తమ పంక్తిని కూర్చోపెట్టుకున్నారు నన్స్.

తినడం మొదలయింది. ఛలోక్తులూ, వెక్కిరింపులూ మహా జోరుగా సాగిపోతున్నాయి.

"మీరు మాంసాహారులేనా ?" అని ప్రశ్నిస్తున్న అమ్మాయి వంక చూశాడు రాజు. తెల్లటి ఒళ్ళుతో సళాకులా ఉంది. రెండు జడలనీ 'S' ఆకారంలో చుట్టుకుని లేత నీలంరంగు రిబ్బన్లు కట్టింది. అదే రంగులోని చీరా, జాకెట్టు వొంటిని అంటిపెట్టుకుని వున్నాయి. చెవులకు పెద్ద బెంగాలీ రింగులు, ఎడమ చేతి కొక సన్నని రిష్టువాచీ తప్ప— ఇంకేమీ ఆభరణాలు లేవు.

"ఏమిటలా చూస్తారు ? మీరు నాన్ వెజిటేరియన్నేనా అని అడిగాను" నవ్వుతూ రెట్టించింది.

తదేకంగా చూస్తున్న రాజు తేరుకుని "ఏం ? ఎందుకు ?" అన్నాడు.

"మీరు అటునుండి తిరిగి ప్రశ్నిస్తున్నారు గాని మాకుమాత్రం జవాబియ్యలేదు" అన్నది పక్కనేవున్న ఇంకొక గడుసుపిల్ల

"ప్రశ్న వేసింది మీరు కాదు" అన్నాడు రాజు కూడా నవ్వి.

"ఎవరయితే నేమిలెండి. మే మిద్దరం ఒక్కటే. ఇప్పుడు చెప్పండి."

"సరే అయితే. మీకు నేను మాంసాహారిలా కనిపిస్తున్నానా ? శాకాహారిలా కనిపిస్తున్నానా ?"

"వాట్ రబ్బిష్ ! ఇన్ని ప్రశ్నలా ? అయితే, ఇక మిమ్మల్నడగక్కర్లేదు. కానీ, అరుణా !" అన్నది గడుసమ్మాయి. వెంటనే అరుణ వచ్చి రాజు ఆకులో నాన్ వెజిటబుల్ పలావ్ వడ్డించింది.

రాజు కోపాన్ని నటిస్తూ "నేను శాకాహారినయితే, ఏంచేస్తారిప్పుడు ?" అన్నాడు.

"మీరు నిజంగా శాకాహారే అయితే భయపడి ముందే చెప్పేవారు. కానీ, అలా జరగలేదుగా !" అంది అరవింద (గడుసు పిల్ల) తొణక్కుండా.

"గట్టివాళ్ళే మొత్తానికి" అంటూ, స్పూనుతో పలావ్ తీసి నోట్లో పెట్టుకున్నాడు నవ్వుతూ.

హైదరాబాద్ చేరేదాకా ఆటలతో, పాటలతో వినోదంగా కాలం గడిచిపోయింది. అమ్మాయిలంతా అరమరికలు లేకుండా రాజుతో మెదిలారు.

సికింద్రాబాద్ స్టేషనులో దిగిపోయాడు రాజు. అమ్మాయిలకూ, నన్స్‌కి థాంక్స్ చెప్పాడు. తన ఇంటి కొకసారి అందరూ రావలసిందిగా మరీ మరీ ఆహ్వానించి, వీడ్కోలు తీసుకున్నాడు. తిరిగి వచ్చేస్తూంటే, ఎందుకో వెనక్కి తిరిగి చూడాలనిపించిం దతనికి. వెనక్కి చూడగానే, కిటికీ దగ్గర చిరునవ్వుతో నిలబడి - చేతులు ఊపుతూన్న అరుణా, అరవిందలు గోచరించారు.

## 2

నాలుగు రోజుల తరువాత—గేటు తెరిచి స్కూటర్‌ను బయటపెట్టి స్టార్ట్ చేయబోతూన్న రాజుకి రోడ్డుమీద తానెరిగిన వ్యక్తి సమూహం కన్పించింది. వెంటనే బయలుదేరే ప్రయత్నాన్ని విరమించుకుని గేటుదగ్గరే నిలబడ్డాడు.

సీతాకోక చిలుకల్ల మధ్య మల్లెపూలలా మెరుస్తున్నారు నన్స్. తనయింటి దగ్గరకు రాగానే విష్‌చేశాడు రాజు.

"మాకు వెల్‌కం ఇవ్వడానికి ముందే రెడీ అయినట్టున్నారే." సరదాగా నవ్వుతూ అంది ఒకావిడ. రాజు నవ్వాడు.

"కలొచ్చినట్టుంది." అంటూ గొణిగింది అరవింద.

"ఇందాకే వచ్చింది." అన్నాడు రాజు.

"ఏమిటి ?" అంది అరుణ అర్థంకానట్టు చూసి.

"అదే. కర్ణపిశాచి ! వచ్చి మీ రొస్తున్నారని చెప్పింది. వెంటనే గేటు దగ్గర కొచ్చి తయారయ్యాను."

"క్షొయ్యకండి. అదుగో. ఎటో బయలుదేరుతూన్నట్టు మీ స్కూటరే చెబుతోంది." పక్కనే వున్న స్కూటర్‌ను చూస్తూ అంది.


"అది కూడా మీకు స్వాగత మిద్దామనే నాతో వచ్చింది. ప్లీజ్ కమిన్ సిస్టర్. మా ఫాదర్‌కూడా వున్నారు. ఇంట్రడ్యూస్ చేస్తాను."

రెండు పక్కలా వున్న రకరకాల పూల మొక్కల్ని మెచ్చుకుంటూ లోపలికి దారితీశారు నన్స్. అనుసరించారు అమ్మాయిలు.

డ్రాయింగు రూములో ఆసీనులయ్యారు అందరూ. కూర్చోడానికి సీట్లు చాల్లేదు. నౌకర్లు కుర్చీలు, బల్లలు తెచ్చి పేరుస్తుంటే అమ్మాయి లంతా బుద్ధిగా కూర్చున్నారు. ఈ హడావిడి విని మేడ దిగివచ్చిన తండ్రిని, నన్స్‌కూ, అమ్మాయిలకూ పరిచయం చేశాడు రాజు.

"మీ అమ్మగారు కన్పించరేమండీ ? అక్కలూ, చెల్లాయిలూ, తమ్ముళ్ళూ...."

అరవింద వాక్ప్రవాహాని కడ్డుపడ్డాడు రాజు. "ఆపండాపండి. ఎవ్వరూలేరు. మా అమ్మగారు నా చిన్నతనంలోనే కరువయ్యారు. ఒక చెల్లాయి ఉందిగాని, ఇక్కడ లేదు."



"ఎక్కడుంది?" కుతూహలంగా ప్రశ్నించింది అరవింద. తడుముకున్నాడు రాజు.

"ఆc_ చదువుకుంటూంది లెండి పిన్ని దగ్గరేవుంది." అని జవాబిచ్చేసి, కాఫీలు పురమాయించడానికి లోపలికి వెళ్ళాడు.

రాజు తండ్రి ప్రకాశరావుగారు సరదా అయిన మనిషి. గాంభీర్యంలో మిళితమయిన మృదుత్వం, మాటల్లో దాగున్న చమత్కృత మాధుర్యం అందర్నీ ఆకట్టు కుంటాయి. నన్సుతో లోకాభిరామాయణం మాట్లాడుతూ కూర్చున్నారాయన. రాజు లోపలినుండి వచ్చాడు.

అమ్మాయిలంతా చూపులతో ఒకరి నొకరు ఏవో సైగలు చేసుకున్నారు. గొంతు సవరించుకుంది ఒక మధులత,

"సిస్టర్! మేము వీరి ఇల్లూ తోటా చూసి రావొచ్చా?"

"హైదరాబాదు వింతల్లో దీన్నికూడాజమ కట్టుకుంటారనుకుంటాను" అంటూ నవ్వి తన అంగీకారాన్ని తెలిపింది హెడ్ మిస్ట్రెస్ అయిన నన్. బిలబిలమంటూ అందర్యూ రాజు ననుసరించారు.

గోడలకున్న పటాలూ, ఇంటిలోని అందమయిన ఫర్నిచరూ, తోటలోని రక రకాల పూలచెట్లూ ఆనందంగా చూశారు అమ్మాయిలంతా!

త ప రంగుల పూలని.... అందులోనూ గులా పూలని చూస్తూ, మనసుని నిగ్ర హిం: కోడం చాలా కష్టమయిపోయింది వాళ్ళ

" క్! ఆ తెల్లగులాబీ ఒక్కటి కోసు కుంట ి. ఏమనుకోరుకదూ!" ప్రాధేయ పూర్వ ంగా అడిగింది అరుణ.

" కు చాలా ఆశ్చర్యంగా ఉంది. తెల్ల గులా గాంటి అమ్మాయి తనలాంటి పూవు అడుగుతుంటే, కాదనగలవా రెవ రుంట వ? నౌకరుకు చెబతాను. మీ కంద రికీ కా లసినవన్నీ కోసుకు తెస్తాడు."

" లా....చాలా...."

" ంక్స్ కదూ, మరేం ఫర్వాలేదు."

" ల్లోని నఖ చిత్రాల్ని చూసి చాలా మెచ్చు ంది అరవింద. "ఎక్కడ దొరికా యుంది ప కీ చిత్రాలు? ఎంత చూసినా ఇంకా చూడాలనిపిస్తోంది" అంటూ.

" ఇంట్లోనే" అని జవాబిచ్చాడు రాజు.

" ంతే?"

" ప్పుకోండి."

" రే వేశారన్నమాట."

" న్నమాటే"

మనసులో పొగడ్తని పైకి వాక్యాల్లో అనువ్వలేక ఒక్క చూపుతో వ్యక్తం చేసింది అరవింద.

"ఏమండీ! ఇదంతా చూస్తూంటే మీ ఇంటినుండి కదలా లనిపించడంలేదు."

"ఉండిపోండి."

కబుర్లు చెప్పుకుంటూ అందరూ తిరిగి హాల్లోకి వచ్చారు. నౌకర్లు ప్లేటుల్లో బిస్కెట్లు, కాఫీ కప్పులూ తెచ్చి టేబిల్ మీద సర్దుతున్నారు.

"మా ఆర్మీతో వచ్చి మీకు చాలా శ్రమ కలిగిస్తున్నట్లున్నాం" అంటూ గంభీర మందహాసంతో సభ్యతను ప్రకటించింది హెడ్ మిస్ట్రెస్.

"నాటె టాల్? హాటె టాల్!" అంటూ బదులు నవ్వారు ప్రకాశరావుగారు.

బిస్కెట్లు తీసి, సిగ్గు సిగ్గుతో నోట్లో పెట్టుకుంటున్న అమ్మాయిలందర్నీ చూసి మెచ్చుకొన్నారాయన. అంతగా గంతులేసిన అరవిందకూడా మొగమాటంతో కూర్చుని ఉంది.

"తినండి. బిస్కెట్లే ఆఫ్టరాల్! పలావ్ కూడా కాదు" అంటూ దెప్పిపొడిచాడు రాజు. అరవింద బుగ్గలు ఎరుపెక్కినాయి.

నవ్వుతో ఒంపు తిరిగిన ఆ పెదాల్నీ,

తెల్లని నుదుటిపై పారాడే చిలిపి ముంగురులనీ, చెంపకు చారెడేసివున్న నల్లని కళ్ళనీ- తనకు తెలియకుండానే అదేపనిగా చూస్తూ కూర్చున్నారు ప్రకాశరావుగారు.

ఆ పిల్లను చూస్తూంటే....ఎంత పరిచితమయిన ముఖం అది! ఎవరో గుర్తుకొస్తున్నారు. ఎవరో....

ప్రకాశరావుగారి తీవ్రదృష్టిని గమనించిన అరవింద, కళ్ళు విప్పార్చి కాస్త విస్తుపోతున్నట్టు చూసింది

దాంతో సిగ్గుపడిపోయిన ప్రకాశరావుగారు "నీ పేరేమిటి తల్లీ?" అని అడిగేశారు కాస్త పెద్దమనిషి తరహాగా.

"అరవింద." తలొంచుకుని సమాధానం చెప్పింది. మళ్ళీ నోరువిప్పి ఏదో అడగబోయి అంతలోనే తమాయించుకుని ఊరుకున్నారు ప్రకాశరావుగారు.

టిఫిన్లూ, కాఫీలూ, లోకాభిరామాయణం పూర్తయ్యాయి. అందరూ వెళ్ళిపోయారు. వాళ్ళని గేటుదాకా సాగనంపి లోపలికి వచ్చాడు రాజు.

41 వివాహం ముగిసిన మర్నాడు పెళ్ళి పందిరి ఎలావుంటుందో, అలావుంది హాలు! కుర్చీలోంచి లేవకుండానే అందరూ తిని వదిలిపోయిన కప్పులవంకా, ప్లేట్లవంకా చూస్తూ కూర్చుని వున్నారు ప్రకాశరావుగారు. ఆయన దృష్టి మాత్రం ఎక్కడో వుంది.

యజమాని అక్కడే కూర్చుని ఉండటం చూసి ప్లేట్లు తీయడానికి సందేహిస్తున్నారు పనివాళ్ళు. ఈ దృశ్యాన్ని చూచి కించిత్ చకితుడయ్యాడు రాజు.

దగ్గరకొచ్చి "నాన్నా!" అని పిలిచాడు. తలెత్తి చూశారు ప్రకాశరావుగారు.

"ప్లేట్లు తీసేయమని చెప్పమన్నారా?" అన్నాడు రాజు.

తేరుకున్నట్టయి కుర్చీలోంచిలేచారాయన.

మేడమీదికి దారితీస్తూ "రాజూ! ఇలా రా! నీతో మాట్లాడాలి" అన్నారు.

ఈ మాటతో—తండ్రి మెదడును ఏదో మనస్య ఆక్రమించుకుని, ఆయన్ని వివశుణ్ణి చేసిందని స్పష్టమయింది రాజుకి. నిశ్శబ్దంగా తండ్రి ననుసరించాడు.

బాల్కనీలో - ఈజీ ఛైర్‌లో కూర్చున్నారు ప్రకాశరావుగారు.

తను కూడా ఒక స్టూలుపై కూర్చుని, ప్రశ్నార్థకంగా తండ్రివైపు చూశాడు రాజు.

"ఇప్పుడు వచ్చిన అమ్మాయిలంతా ఏ ఊరినుంచి వచ్చారు రాజూ!"

"వైజాగు నుంచి"

"వైజాగా....? కావచ్చులే. అయితే.... అందులో అరవింద అన్న అమ్మాయిని చూశావు కదూ?" ప్రకాశరావుగారి కంఠం జీరబోతుండగా మళ్ళీ సవరించుకున్నారు.

"ఆс" అన్నాడు రాజు అయోమయంగా. ఈ నాందీప్రస్తావన అంతా దేనికో అర్థం కావటంలేదతనికి.

"అరవిందలో నీ కెవరి పోలికలూ కనిపించడం లేదురా?"

"పోలికలా?" అని మనసులోనే అనుకున్నాడుకానీ, పైకి జవాబు చెప్పాలని రాజుకు తోచలేదు. ఇంకా ఏం చెబుతారోనని చూస్తూ ఉండిపోయాడు.

"పాత ఫొటో ఆల్బమ్ ఇలా పట్రా."

అలోలాగా నడుస్తూ వెళ్ళి, ఆల్బమ్ తెచ్చి తండ్రి ముందుంచాడు. ప్రకాశరావుగారు దాని పేజీలు తిరగవేసి, ఒక ఫొటో వేలితో ఉద్దేశించారు. "చూడిలా! ఇది ఎవరి ఫొటోనో నీకు బాగా తెలుసుకదూ!"

అవును. అది తండ్రికి ధర్మపత్ని అయిన తన పినతల్లి ఫొటో! ఇంటి ముంగిట విరబూచిన జూకా మందార చెట్టు దగ్గర నించుని. చిరునవ్వుతో చూస్తూన్నట్టుం దావిడ. చేతిలో ఏడాది పాప - కేరింతాలు కొడుతూ ముద్దొస్తూంది. తల్లి పోలికలు పాపలో బాగా కనిపిస్తున్నాయి. ఆ పాప పోలికలూ, తల్లి పోలికలూ అరవిందలో ఉన్నాయి. చకచక పనిచేసిన రాజు మెదడు ప్రకాశరావుగారి ఊహని గ్రహించగలిగింది.

"అయితే చెల్లాయే నంటారా అరవింద" అన్నాడు బరువుగా నిట్టూర్చి.

"అలా అర్థికంగా చెప్పడానికి నా కాధార మేముంది నాయనా? అనుమానిస్తున్నా నంతే. అయితే ఒకటి. మీ పిన్ని మాత్రం పాపకు ముచ్చటగాఅరవింద అనే పేరు పెట్టింది. పోలికలూ,పేరూ చూస్తుంటే ....ఏమో? అయినా...." స్వగతంలా చెప్పుకొసాగేరు ప్రకాశరావుగారు. "తనని చూడగానే నా గుండెంతా ఎవరో చెయ్యిపెట్టికెలికినట్లయ్యింది. ఎంతయినా రక్తస్పర్శ! ఆ మాత్రం తెలుసుకోలేమా? అయినా ఇప్పుడేం చేయాలి అని?"

అంతా మౌనంగా విన్నాడు రాజు.తండ్రి పైకి తేలకపోయినా బాగా ఆవేశపూరితుడయ్యాడని గ్రహించాడు. ఆయన — తన జీవితంలో ఏమేమి పోగొట్టుకున్నారో బాగా తెలుసు రాజుకి.

"ఆనాడు తిరస్కరించిన మనిషి ఈవేళ దగ్గరకొస్తుందా ఎక్కడయినా? అంతా నా పిచ్చి. నా తల్లిని చూస్తుంటే కనీసం తననయినా తెచ్చుకోవాలనిపిస్తూందిరా. కళకళ్లాడుతూ లక్ష్మిలా తిరుగుతూ వుండేదేమో ఈ ఇంట్లో! నా మనసు నన్నెన్నడూ మోసగించదు. తనే నీ చెల్లాయని గట్టి నమ్మకం ఏర్పడుతోంది."

"అడ్రసు తెలుసుకుని అంతా చెప్పి రమ్మంటే...." అర్ధోక్తిలో ఆగిపోయాడు రాజు.

ప్రకాశరావుగారు నవ్వారు. ఆ నవ్వులో వైరాగ్యం, నిస్పృహ ధ్వనించాయి. "నీకూ గుర్తుండే ఉండాలి. నువ్వప్పటికి ఐదారేళ్ళ పిల్లాడివి. అంత చిన్నపిల్లాణ్ణి ఒంటరయిన నన్నూ నిర్లక్ష్యంచేసి వెళ్ళిపోయింది. ఇన్నేళ్ళూ లేనిది ఈనాడు మన దగ్గరకు రావాల్సిన అవసరం మాత్రం ఏముంది తనకు?"

"అదీ నిజమే." అనుకున్నాడు రాజు. "ఇప్పుడు విశాఖపట్నంలో ఏమి చేస్తున్నట్టో?"

"చేతిలో విద్యవుంది. దానికి అహంకారం తోడయి, నాకేమని తోసి పారేసింది మనల్ని. పోనీ! మనచేతిలో లేనిదానికి ఎంత ప్రయత్నించి మాత్రం ఏమిలాభ ముంది?"

రాజు ఏమీ జవాబీయ్యలేదు. తండ్రి ఎంతగా మధనపడుతూ పైకి ఎలా అన్నాడో తనకీకూడా తెలుస్తూనే ఉంది. కళ కళ్ళాడుతూ ముద్దొచ్చే అరవింద ముఖం చూస్తూంటే, తన హృదయంకూడా ఎంతగా స్పందించిందీ!

చాలాసేపు ఇద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నాక, తండ్రి మౌనానికి అంతరాయం కల్గకుండా మెల్లిగా లేచి వెళ్ళిపోయాడు.

# 3

అంతటితో ఆ సంగతి రాజు మనసులో చెరిగిపోలేదు. ఏ పని చేస్తూన్నా తన తండ్రి హృదయాన్ని వికలం చేసేసి వెళ్ళిపోయిన చెల్లెలే గుర్తుకు రాసాగింది. ఆ చెల్లెల్ని పొందిన తాను సోదరీ ప్రేమలో మునుగుతూ తేలుతూన్నట్టు, ఏవేవో ఊహా చిత్రాలు చిత్రించుకున్నాడు.

"ఈ సమస్యను ఇంకా జటిలం కానీయకూడదు. పార్వతి లేని కైలాసంలాగా ఉన్న ఈ ఇంటికి గృహలక్ష్మి చేతిస్పర్శతో కళ రావాలి. ఏం చేస్తే అది సాధ్యమవుతుంది? ఎలా?" అతని బుర్రలో ఆలోచనల సుడులు తిరగసాగేయి.

నెలా పదిహేను రోజులు గడిచాయి. సెలవు లయిపోయాయి. స్కూళ్లూ, కాలేజీలూ తెరిచారు. ఆంధ్రా యూనివర్సిటీలో పి. హెచ్ డి. కి పెట్టుకున్న అప్లికేషన్‌కి అనుకూలమయిన జవాబు వచ్చింది రాజుకి. ఒకనాడు పొద్దున్నే దాన్ని తీసుకుని ఆఫీసు రూములో కూర్చున్న తండ్రి దగ్గరకు వెళ్లాడు జంకుతూనే.

సంగతం తా విన్నాక, "ఇదేమిటోయ్! ఉన్న ఊర్లో యూనివర్సిటీ పెట్టుకుని అక్కడెందు కప్లయి చేశావ్? నాతోనన్నా చెప్పావు కాదే" అన్నారాయన ఆశ్చర్యంగా రాజు వైపు చూసి.

రాజు అపరాధిలాగా తల వంచుకున్నాడు. ఆ మౌనంలోనే జవాబు దొరికింది ప్రకాశరావుగారికి. మనసులోని మాట తాను పైకి చెప్పలేదు. కొడుకు ఆచరించి చూపిస్తున్నాడు.

కళ్ళద్దాలలోంచి కాస్సేపు నిశితంగా చూసి "సరే, సరే, నీ ఇష్టం" అన్నారాయన. ఆ మాటకు కొండ నందుకున్న రాజు తండ్రికెన్నో విధాల కృతజ్ఞత తెలుపుకోవాలనుకున్నాడు. ఏమని చెబుతాడు?

కాస్సేపలాగే కూర్చుని — ఒక్క చూపులో సంతోషాన్నంతా వ్యక్తపరిచి అక్కడనుండి లేచి వచ్చేశాడు.

★ ★ ★

"ఏమిట్రా ఉరమని పిడుగల్లే వచ్చేవు. కాస్త ముందుగా చెబితే సంతోషించేవాణ్ణిరా! భాయ్! మన స్నేహ సముద్రానికి ఏ చెలియలి కట్టవుండదనుకో. ఇది పొంగి పొరలి విశాఖనంతా ముంచెత్తుతుంది." అంటూ రాజును కావలించుకున్నంతపని చేశాడు విశ్వం.

క్లాసులకు హాజరు కావడం, కొత్త ఆస్తా పాతబడటం — వీటితో ఒక ఐదారు రోజులు గడిచాయి.

"క్లియొపాట్రా వచ్చిందిరోయ్!" అన్నాడు విశ్వం ఐదోరోజున కాలేజీకి నడుస్తూ వెళుతున్నప్పుడు.

అరవిందను గురించి ఆలోచిస్తున్న రాజు జవాబీయలేదు. ఈ వాళ అరవింద ఏ స్కూలుకు వెళ్ళాలి. తను అక్కడే ఏమవుతూందో కాలేజీలో చేరిందో! ఏం అవుతుందో కూడా కనుక్కోలేము. ఎలా అయినా కలుసుకుని సంగతంతా చెప్పాలి. నడుస్తూన్న వాడల్లా ఆగి పర్సు తీసి అడ్రసు కాగితం చూసుకున్నాడు.

"ఏమిటోయ్! అంత పరధ్యానం?" అన్నాడు విశ్వం.

"ఏంలేదు. సాయంత్రం ఒకచోటికి వెళ్దాం. వస్తావా?" అంటూ అడ్రసు చెప్పాడు. "నాకు ఆ లొకాలిటీతో అట్టే పరిచయం లేదు. నీకు బాగా తెలుసుననుకుంటాను."

"ఓ! మనకి తెలియకపోవడ మేమిటి? అది సరేగానీ ... అసలు సంగతేమిటీ?" ఆరాలు తీయడాని కుపక్రమించాడు విశ్వం.

"నీకెందుకురా చొప్పదంటు ప్రశ్నలన్నీ. అన్నీ నీకే తెలుస్తాయి నాతో రా!"

పీరియడు ఆఖర్సు వుండటం మూలానే క్లాసులనుండి తొందరగా బయటపడి, సాయంత్రం నాలుగు కాగానే ఇంగ్లీష్ మీడియం స్కూలు దగ్గరకు చేరుకున్నారు మిత్రులిద్దరూ. ఏంచేయాలో తోచక కాస్సేపు బయటనే తచ్చాడారు.

"ఏమిట్రా ఈ కావలా?" అన్నాడు విశ్వం విసుగుదలను కనబరుస్తూ.

"ఒకమ్మాయిని కలుసుకోవాలి. ఎలాగా అని ఆలోచిస్తున్నాను. సరే, పద లోపలికి" అంటూ లోనికి దారితీశాడు రాజు.

ఆఫీసు రూములోనే స్వాగత మిచ్చింది హెడ్‌మిస్ట్రెస్. చిరునవ్వుతో అలకరించింది. ఊరికే మిమ్మల్నీ మీ స్కూలునీ చూసి పోదామని వచ్చానన్నాడు రాజు.

ఆమె సంతోషంగా స్కూల్లోని అన్ని విభాగాలూ చూపించింది. బోధనా పద్ధతులన్నీ వివరించింది. చర్చి, లైబ్రరీ, గార్డెన్, పెంపుడు పక్షులూ — అన్నీ ఎంతో శ్రద్ధగా చూపించింది.

"పదండి. క్లాసులు జరుగుతున్నాయి. మా పిల్లలెంత క్రమశిక్షణగా చూద్దురుగాని" అంటూ క్లాసుల వరండాలమీదుగా ఇద్దర్నీ తీసకెళ్ళింది.

పిల్లలంతా నిశ్శబ్దంగా పాఠాలు వినడంలో నిమగ్నులయిపోయి ఉన్నారు. కదలకుండా మెదలకుండా గీసిన బొమ్మల్లా కూర్చున్నారు. టీచర్ల కంఠాలు తప్పిస్తే ఇంకే సవ్వడీ లేదు. ప్రతీ క్లాసునీ పరీక్షగా చూశాడు రాజు. ఎంత పరీక్షగా చూసినా అరవిందను గుర్తించే అవకాశం లేకపోయింది.

చివర్న — హెడ్ మిస్ట్రెస్ విజిటర్సు రూములోకి తీసుకువచ్చి — త్వరలోనే ఇంకా కొన్ని భవనాలు కట్టబోతున్నామని చెప్పి, డొనేషన్స్ ఇచ్చినవాళ్ళ పేర్లున్న ఫోటో చూపించింది.

రాజు ఒక వెయ్యి రూపాయలు ప్రామిస్ చేశాడు. ఆవిడ ముఖం చింకి చాటంత అయింది. ఎంతో పొంగిపోతూ థాంక్స్ చెప్పింది. రాజు, విశ్వం సెలవు తీసుకుని బయటపడ్డారు.

గేటు దాటి వచ్చాక, "ఈవిడే నేను నువ్వు కలుసుకోదల్చిన అమ్మాయి," అన్నాడు విశ్వం.

"ఛ, ఛ" అన్నాడు రాజు. "ఇప్పుడే కంతా చెప్పడానికి నాకు ఓపిక లేదు. విస్సూ! వెయిట్ అండ్ సీ. అంతే. నా మనసంతా వేగిపోయివుంది ఒక్క అరగంటలో స్కూలు విడిచిపెడతారనుకుంటాను. ఆ కిళ్లీ కొట్టు దగ్గర నించుందాం పద!" అంటూ దారితీశాడు.

అతి కష్టంమీద అరగంట గడిచింది. చెట్లమాటునుండి దూసుకు "టంగ్ టంగ్" అనే ఘంటానాదం రాజు చెవులకు శ్రవణానందకరంగా వినిపించింది. ఆత్రంగా గేటువైపు చూపులు నిలిపాడు.

అమ్మాయిలంతా కోలాహలంగా గోల చేసుకుంటూ గేటునుండి రాసాగారు పంజరంనుండి విడివడిన పక్షుల్లాగా.

"చూడరా! ఆ నీలం, తెలుపూ యూనిఫారంలో అందరూ బ్లూ బర్డ్స్‌లా లేరూ?" అంటూ విశ్వం వర్ణన మొదలెట్టాడు.

రాజు మిత్రుని మాటలు వినిపించుకోడం లేదు. తదేకంగా గేటువైపు చూస్తూన్న అతని కళ్ళు వింత కాంతితో మెరిశాయి. రాజు కళ్ళల్లోని మెరుపు చూసిన చూసిన విశ్వం, అతను చూస్తున్నవైపే దృష్టి సారించాడు.

పచ్చిపసుపు కొమ్ములాగా ఉన్న అమ్మాయి! చెవుల్లోని రాళ్ళ కమ్మలు ఛలక్ ఛలక్‌మని మెరుస్తున్నాయి ఎండ వెలుగు పడి. ఒక చేతిలో స్టీలు టిఫిన్ బాక్సు పట్టుకుంది. బుజాన అందమైన పుస్తకాల సంచీ తగిలించుకుంది. నవ్వుతూ పక్కనున్న అమ్మాయితో మాట్లాడుకుంటూ వస్తూంది.

రాజు రెండడుగులు ముందుకు వేశాడు. యథాప్రకారం రాజువైపు చూసింది అరవింద. రాజును గుర్తించినట్టు ఆమె ముఖం వికసించింది. పక్కనున్న అరుణను మోచేత్తో పొడిచి ఇటువైపు చూపించింది. ఇద్దరూ నవ్వుముఖాలతో ఏదో చెప్పుకున్నారు. మెల్లిగా నడిచి కిళ్ళీ కొట్టు దగ్గర కొచ్చారు.

"హలో! ఏమిటీ, గర్ల్స్ స్కూలుదగ్గర దిబు వేశారే! ఈ ఉద్యోగం కోసమే హైదరాబాదునుండి తరలిరాలేదుకదా." చిలిపిగా పలకరించింది అరుణ.

"అలాగే అనుకున్నా అభ్యంతరం లేదు. కులాసాగా ఉన్నారా?" జనాంతికంగా ప్రశ్న, జవాబు కలిపేశాడు రాజు. మనసు మాత్రం ఆలోచనల్లోపడి కొట్టుమిట్టాడుతూంది.

—ఏమని చెప్పాలి? ఒకసారి నీతో మాట్లాడాలి రమ్మంటే సభ్యతగా ఉంటుందా? ఏదో, స్వల్ప పరిచయం వున్నంత మాత్రాన సంభాషణలకు పిలుస్తున్నాడే అని అపార్థం చేసుకోదు గదా! అంగీకరిస్తుందో లేదో!

"ఏమిటి? ఏదో చెప్పబోయి ఆలోచనలో పడ్డారు?" అన్నది అరవింద.

రాజుకు అవకాశం లభించింది. "నేను చెప్పబోయేది విని మీరేమనుకోరు గదా!" అన్నాడు, చెల్లెల్ని చనువుగా పిల్చుకోలేనందుకు లోలోపల నొచ్చుకుంటూ.

"అదేమిటీ," అన్నది అరవింద ఆశ్చర్యంగా.

"మరేమీలేదు. మీతో మాట్లాడాల్సిన విషయం ఒకటివుంది. ఒక సమస్య అనుకోండి పోనీ. కొంచెం డిస్కస్ చెయ్యాలి. ఒకగంటా, రెండు గంటలు పట్టొచ్చు. నన్ను కలుసుకోడానికి ఈవాళయినా, రేపయినా వీలుంటుందా!" గబగబ అనేసి కర్చీఫ్‌తో ముఖం తుడుచుకున్నాడు రాజు.

అరవిందా, అరుణా ముఖాలు చూసుకున్నారు. "మీ సమస్య....నాతో మాట్లాడటమేమిటి! ఇదంతా నాకేదో వింతగా వుంది. పోనీ ఇప్పుడు చెప్పరాదూ? అయినా మేము మొన్న హైదరాబాదు వచ్చినప్పుడు లేని సమస్యలు ఇప్పుడెక్కణ్నించి వచ్చాయబ్బా?" అంటూ తనకు లోపల కలిగిన సందేహాలన్నీ బయటకు గుప్పించేసింది అరవింద.

రాజు యిరకాటంలో పడ్డాడు. "ఇదుగో, నన్నిలా రోడ్డుమీద నిలబెట్టి అడుగుతే నేనేం చెప్పలేను. ఒక అన్నయ్యగా అడుగుతున్నాను. నామాటమీద నమ్మకముంచి వస్తే అదృష్టవంతుణ్ణి." అన్నాడు చివరికి.

అరవింద రాజు ముహంలోకి పరకాయించి చూసింది. ఏకపటమూ లేక స్వచ్ఛంగా వున్న ఆ మొహంలో దైన్యం అలుముకుని వుంది.

"సరే. వస్తానులెండి. రేపు శనివారం కదూ. రేపు సాయంత్రం వీలవుతుందేమో! ఎక్కడికి రావాలింతకూ?" అంది.

ప్రశ్నార్థకంగా విశ్వంవైపు చూశాడు రాజు. విశ్వం సందిగ్ధంలో పడి జవాబీయలేదు.

"సరే. రామకృష్ణా మిషన్‌కు రండి— అభ్యంతరం లేదు కదూ," అన్నాడు రాజే చివరకి.

తలవూపింది అరవింద.

"థాంక్స్. ఈ సమస్య తప్పకుండా పరిష్కారమవుతుందని ఇప్పుడు నాకు నమ్మకం కలుగుతూంది." తేలిగ్గా నిశ్వసించాడు రాజు.

"వస్తాం" అంటూ కదిలారు స్నేహితురాళ్ళిద్దరూ.

నడుస్తూ దారిలో "నువ్వు రేపు నాతో రాగలవా అరుణా," అనడిగింది అరవింద.

అరుణ ముఖం ఎర్రబడి వుంది "నేనా? ఎందుకూ? అతను పిల్చింది నన్ను కాదు. నిన్ను" అన్నది నొక్కి పలుకుతూ.

నీలం స్కర్టులూ, తెల్లని బ్లౌజులూ వేసుకుని నడిచిపోతూన్న అమ్మాయిలిద్దరూ కనుచూపుమేర దాటేవరకూ చూసి "ఏమిట్రా, నీ తలాతోకా లేని మాటలు? పైగా అమ్మాయిల దగ్గరా అలా చచ్చు మాటలు మాట్లాడేది?" అన్నాడు కోపంగా విశ్వం.

రాజు ఎంతో తేలిగ్గా, మధురంగా నవ్వాడు: "డార్లో అంతా చెబుతాను పద హోయ్ కౌబాయ్!"

రాజుకు హుషారుగా ఉంటే - విశ్వం కౌబాయ్ అన్నమాట!

## 4

సాయంత్రం నాలుగంటలకే వాతావరణం చల్లబడింది. బీచ్‌రోడ్డు ప్రక్కన ఉంది

రామకృష్ణా మిషన్. ఒక్క క్షణం అయినా ఊరుకోని సముద్రం కెరటాలు నిరంతరంగా ఘోష పెడుతున్నా, అందులోకూడా ఏదో ప్రశాంతతే గోచరిస్తూంది రామకృష్ణా మిషన్ లో కూర్చుంటే. బీచ్‌కు వచ్చే జనంలో నూటి కొక్కరు మిషన్‌కి వస్తే, గొప్ప విషయమనే అనుకోవాలి. ఈ రోజు నలుగు రయిదుగురికంటే ఎక్కువ మంది లేరక్కడ.

అరవింద చాలా నొచ్చుకుంది. "నువ్వు ఇంకేదో అనుకుంటున్నట్టున్నావ్ అరుణా! మనిషి మంచివాడిలానే కనిపిస్తున్నాడు, కానీ నాకే భయంవేసి నిన్ను రమ్మంటున్నాను. నేను నిన్ను పిలవడంలోనే నా మనసెలాంటిదో నీకు తెలియడంలేదూ? నాకోసం ఆ మాత్రం శ్రమ పడలేవూ అరుణా?" అన్నది ప్రాధేయపూర్వకంగా.

"అలాగని కాదులే. సరే చూద్దాం పద" బెట్టు చెడకుండా ఒప్పుకుంది అరుణ.

పూలమొక్కల మధ్య రాజు, విశ్వం పచార్లుచేస్తూ కబుర్లు చెప్పుకుంటున్నారు. నాలుగున్నరకల్లా ఎదురు చూస్తున్నవాళ్ళు రానే వచ్చారు. వాళ్ళు నిన్నటి వ్యక్తుల్లా లేరు. పావడాలు, ఓణీలు వేసుకుని—పొడుగాటి వాలు జడలూ, సన్నని తిలకం బొట్టులతో ఇద్దరూ ఎంతో సుకుమారంగా, వయ్యారంగా ముట్టుకుంటే కందిపోయేటట్టు కనిపిస్తున్నారు. అరవింద మనసులోని సంకోచం ఎంత దాచుకున్నా దాగక, ముఖంలో బాగా వ్యక్తమయిపోతూంది.

"రండి." అన్నాడు రాజు ముక్తసరిగా. నలుగురూ వెళ్ళి కాస్త దూరంగా పచ్చిక మీద కూర్చున్నారు.

"అన్న మాటను నిలబెట్టుకుని వచ్చినందుకు చాలా సంతోషం" అన్నాడు రాజు మాటలు ప్రారంభిస్తూ.

మర్యాదకి నవ్వింది అరవింద. "వచ్చామే గానీ, తొందరగా వెళ్ళిపోవాలి. చెప్పవలసిందేదో త్వరగా చెప్పేసెయ్యండి."

"నేనూ చెప్పడానికే తొందరపడుతున్నాను. అయితే నేను చెప్పబోయేది మీకూ కొంత తెలిసేవుండాలనుకుంటున్నాను. అయినా, మొదటినుండీ చెబుతాను." కొంచెం ఆగి ఏం చెప్పాలో ఆలోచిస్తున్నట్టు వూరుకున్నాడు.



శ్రోతలు వినడానికి సంసిద్ధులయ్యారు. కొద్దిగా సందేహిస్తూ అందరివైపూ చూశాడు రాజు. "ఒక కథలాగా చెబుతాను. విసుక్కోకుండా వినండి. నేను చెప్పబోయేది మా నాన్నగారికి సంబంధించినదయినప్పటికీ—అదంతా ఇప్పుడు చెప్పాల్సిన అవసరమెంతైనా వుంది.

మా నాన్నగార్ని మీరు చూశారుగా! నేను చెప్పకూడని విషయాలయినా—వినిపిస్తున్నందుకు నేను అసభ్యంగా మాట్లాడుతున్నానని అనుకోకండి.

ఆయన—తన కాలేజీ చదువునంతా మద్రాసులోనే సాగించారు. బి. ఏ. పూర్తి చేసి బి. ఎల్. లో అడుగుపెట్టిన మొదటి రోజుల్లో—ఆయన ఒక....ఒక అమ్మాయిని ప్రేమించడం....జరిగింది. ఆమె మద్రాసులోనే ఏదో కంపెనీలో టైపిస్టుగా పని చేస్తూ వుండేదట. తండ్రి లేడట. తల్లీ, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు వుండేవాళ్ళు. చాలా బీద కుటుంబం వాళ్ళది.

ఆ అమ్మాయీ, మా నాన్నగారూ పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. కానీ, వివాహం జరుగక పూర్వమే ఆమె.... గర్భాన్ని ధరించింది. ఎలాగూ పెళ్ళి చేసుకుంటాం కదా అన్న ధైర్యంతో ఆమె తన కలల పంటని అపురూపంగా కాపాడుకుంటూ వచ్చింది. సంగతంతా తెలిశాక, మా నాన్నగారు కూడా ఎంతో సంతోషించి. తలితండ్రులతో వివాహ విషయం మాట్లాడి ఒప్పిస్తానని వాగ్దానం చేశారట. ఇంతలో

పెలవులు రావడంవలనే ఆమెకు తనే యడ్ర సిచ్చి ఉత్తరాలు వ్రాస్తూండమని చెప్పి త న్వగ్రామం వెళ్ళారట.

కానీ, ఆ తరువాత విషయం అన కున్నంత సాఫీగా సాగలేదు. కూతు విషయం ఆమె తల్లి కనుక్కుంది, కొ రోజుల్లో. కుల సంప్రదాయాలమీద అ పట్టింపున్న ఆమె కడుపు భగున మం పోయింది. నెత్తీ నోరూ బాదుకుంది. వర్ణా తర వివాహాని కొప్పుకుంటే తక్కిన పి లకు పెళ్ళి కాదు. పేదరికా నికి తోడు బం వులు కాకుల్లా పొడుస్తారు. రాత్రింబగళ కన్నీటితో యించుమించు కూతురి కాళ పట్టుకుని ప్రార్థించింది_ ఈ వివాహం వద లేకపోతే బావిలోపడి ఛస్తానని బెదిరించిం

తల్లి తాలూకు బెదిరింపులు విని అ బాగా భయపడిపోయింది. తన ఒక్క రైతె నమ్ముకున్న తోబుట్టువుల దీనస్థితి తలు కుని గుండె రాయిచేసుకుంది. మన మార్చేసుకుంది. ప్రస్తుతం చేస్తూన్న ఉద గాన్ని విడిచిపెట్టుకుని ఏదో కిండర్ గా న్స్‌లో. పిల్లలకు సంరక్షకురాలిగా కుదు కుందట. ఇల్లు ఖాళీచేసి ఇంకో పేట మార్చేసుకున్నారు.

నాన్నగారు_ తలి దండ్రులతో హో హోరీగా పోట్లాడి తిరిగి వచ్చేసరికి ఆ కనిపించలేదు. పిచ్చెత్తినట్టు తెలిసినచోట వాకబు చేశారు. ఏమీ లాభంలేకపోయిం ఎందుకలా చేసిందో అర్థంకాక చాలా రో లు మధనపడ్డారు. రెండు సంవత్సరా గడిచాక, తలి దండ్రుల బలవంతంమీ పిన్నిని, అంటే_ మీ అమ్మని వివాహ చేసుకున్నారట !"

ద్రుళ్ళిపడ్డారు స్నేహితురాళ్ళిద్దరూ.

"అయితే...." అంటూ నోరు పెగ కుని ఏదో అనబోయింది అరవింద.

"ఉండు. నన్ను చెప్పనీ ! వివాహం పై ఏడాదికే నువ్వు పుట్టావు. నువ్వు పు మూడేళ్ళయ్యాక నాన్నగారికి ఆమెను ఒక ఉత్తరం వచ్చింది. ఆ ఉ రంలో జరిగిన విషయాలన్నీ పూసగు నట్టు వ్రాసిందామె. తనెందుకు దూర పోయిందో వివరిస్తూ, పరిస్థితులు కొంచెం మెరుగయ్యాయనీ, మద్రాసు విడిచి యింకో ఊరు పోతున్నాననీ వ్రాసిందామె. "నేను మనుషుల్లో పుట్టవలసినదాన్ని కాదు. రాళ్ళలోనో, రాక్షసుల్లోనో పుట్టాల్సింది. మన అబ్బాయి ఫలానా సేవా సదన్‌లో పెరుగుతున్నాడు. వెళ్ళి తెచ్చుకుని వాడి భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి. వాడికి తల్లీ తండ్రీ మీరే ! అమ్మ ఏదని అడిగితే .... చచ్చిపోయిందని ........" చెప్తూండగా రాజు కంఠం వొణికింది__తానేనాడూ చూడని తల్లి జ్ఞాపకాలతో ! కళ్ళల్లో వుబుకుతున్న నీటి ప్రవాహాన్ని పెదవులు బిగబెట్టి అణుచుకున్నాడు. విగ్రహాల్లా కూర్చున్న అరుణా, అరవిందలలో చైతన్యం నశించింది.

రాజు గొంతు సవరించుకుని మళ్ళీ మొదలెట్టాడు. "నేనదంతా చెప్పలేనిప్పుడు. ఆ పిల్లాణ్ణి అడ్మిట్ చేసినతేదీ, పేరూ, గుర్తులూ, యడ్రసూ వ్రాసిందట. మా తాతగారి యడ్రసునుండి రీ డైరక్టు చెయ్యబడిన ఆ ఉత్తరాన్ని చూసి వికలమయిన మనసుతో, పిన్నితో కూడా మద్రాసు బయలుదేరి పోయారట నాన్నగారు. సేవాసదన్‌లో పెరుగుతూన్న నన్ను యింటికి తెచ్చుకున్నారు నన్నుచూసి ఎవరని అడిగిందట పిన్ని. నాన్నగారేదీ దాచకుండా అంతా చెప్పి, ఇన్నాళ్లూ దాచినందుకు క్షమాపణ వేడుకున్నారు.

హఠాత్తుగా ఆ నూతన గాథ వినగానే పిన్ని హతాశురాలయి పోయిందట. పిన్ని అందరి స్త్రీలలాంటిది కాదనీ, కొన్ని నియమాలు తనకితానే విధించుకుని ఆ ప్రకారం జీవితాన్ని నడుపుకునే వ్యక్తి అనీ నాన్నగారు చెప్తుండేవారు. అలాంటి మనస్తత్వం గల పిన్నికి నాన్నగారి పూర్వ ప్రేమగాథ వినగానే మానసికంగా చాలా అసంతృప్తి కల్గిందట.

"పెళ్ళికి ముందే ఈ విషయం చెప్పినా, నాకంత బాధ ఉండేదికాదు. ఇన్నాళ్ళూ తనువొకచోట, మనసొకచోట అన్నట్టు కాపురంచేసి ఉంటారు, ఈ అసంతృప్తితో ఒక్క క్షణంయినాకూడా మీ ఎదుట స్వేచ్ఛగా మెలగలేకపోతున్నాను. క్షమించండి" అని చెప్పి నిన్ను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయిందట. ఆ తరువాత నాన్నగారెన్ని ఉత్తరాలు వ్రాసినా, వెళ్ళి వేడుకున్నా ప్రయోజనం లేకపోయింది." దీర్ఘంగా నిట్టూర్చాడు రాజు. "నాదీ చాలా దురదృష్ట జాతకమనుకుంటూ ఉంటాను. నేనీ లోకంలో అడుగుపెట్టక ముందునుండీ అందరి జీవితాల్లో చిక్కులు పెట్టడం మొదలెట్టాను. తల్లి ఆదరణకు నోచుకోని నేను, కనీసం పిన్ని ప్రేమనయినా పొందలేకపోయాను. పైగా నా కారణంగా తన గృహలక్ష్మికి నాన్నగారు దూరమై, ఒంటరి బ్రతుకు బ్రతికారిన్నేళ్ళూ. కనీసం ఈ వార్ధక్యంలోనయినా ఆయన హృదయానికి కొంత ఉపశాంతి లభించగలదేమో తెలుసుకోడానికే నేను నీ దగ్గర కొచ్చాను. చిన్న వయసులో దాటిన రెండు అగాధాలూ నాన్నగారిని పూర్తిగా క్రుంగదీశాయి. ఆ మనోవ్యాధే ఆయనకు రుగ్మతని తెచ్చిపెట్టింది" అని చెబుతూ, ఆపుకోలేని ఉద్వేగంతో అరవింద రెండు చేతులూ పట్టుకున్నాడు రాజు. "కనీసం నువ్వయినా పిన్నిని ఒప్పించలేవూ ? నీక్కూడా పిన్ని చెప్పే ఉంటుంది. నీకు అభ్యంతరం లేకపోతే నేనుకూడా వస్తాను. నువ్వూ, పిన్నీ నాన్నగారి దగ్గరకొచ్చే పక్షంలో - నన్ను ఇల్లు విడిచి పొమ్మన్నా పోతాను. ఏమంటావు ?" అన్నాడు.

నిద్రనుండి మేల్కొన్నట్టు కదిలింది అరవింద. "ఏదో సినిమా చూస్తున్నట్టుంది. అయితే, ఆయన మా నాన్నగారా ? నువ్వు అన్నయ్యవా ? నువ్వు చెప్పేదాకా నాకీ విషయాలేవీ తెలీవు, నాన్నగారి విషయం ఒకసారి అడిగితే, అమ్మ అదోలా అయిపోయింది. అటువంటి విషయాలేవీ అడగవద్దని కసిరింది. అయితే, అమ్మ గాంభీర్యం వెనుక ఇంత కథ దాగుకొని ఉందన్నమాట. ఏమయినా నాన్నగారి విషయంలో అమ్మ చాలా నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించిందన్నాయ్ !" అని కాసేపు ఎటో చూస్తూ అంది: "అయితే, నాన్నగారెలా పోల్చుకున్నారు నన్ను ?"

"నీ పేరు అరవింద అని చెప్పావు. పోలికలన్నీ చూసి, నువ్వే అని నిర్ధారణ చేసుకున్నారు. కానీ, ఒకవేళ తన ఊహ అబద్ధమయితే అభాసుపాలవుతుందని అడగలేదు. అయినా, అంతమంది ఎదుట అడగడానికి నవకాశమేదీ ?" అంటూ జేబులోంచి ఒక ఫొటో తీశాడు రాజు. "దీన్ని ఎంతో

భద్రంగా ఆల్బంలో దాచుకున్నారు నాన్నగారు. నీకు చూపిద్దామని ఆయనకు తెలియకుండా తీసుకొచ్చాను. చూడు!"

రాజు చేతిలోంచి ఫొటో తీసుకుని చూసింది అరవింద చిన్నగా నవ్వుతూ "అమ్మ చంకన వున్నది నేనే కదూ! చిన్నప్పుడు ముద్దొస్తున్నాను కదూ అన్నాయ్." అంది.

"ఇప్పుడు మాత్రం?" అన్నాడు రాజు నవ్వి. ఫొటో చూస్తూ ఉండిపోయింది అరవింద. చాలసేపు నిశ్శబ్దంగా గడిచిపోయింది:

ఆమె హఠాత్తుగా తల ఎత్తి "నాకు నాన్నగార్ని చూడాలనిపిస్తూందన్నయ్యా! ఒకసారి రమ్మని రాయవూ?" అన్నది.

ఆ మాటకు రాజు ఆనందంతో పులకితుడయ్యాడు. "తప్పకుండా వ్రాస్తానమ్మా! ఈ వార్త వింటే ఆయన ఉబ్బితబ్బిబ్బయిపోతారు" అన్నాడు.

"మనం చిన్నవాళ్ళం! అమ్మకి మన మాటంటే లక్ష్యం వుంటుందో, లేదో! నాన్నగారే స్వయంగా వచ్చి కనిపిస్తే ప్రయోజనం ఉండదంటావా?"

"నాన్నగార్ని రానీ ముందు. అందరం కలిసి ఆలోచిద్దాం. ఇంత మంచి మనసుగల చెల్లాయి నాకు దొరికినప్పుడు, ఇక సమస్య ఏముంది? అన్నీ సులభంగా పరిష్కారమయిపోతాయని నాకు ఎంతో ఆశ కలుగుతోంది."

"మరి నాన్నగారు వచ్చినట్టు నాకెలా తెలుస్తుందీ?" ఇంతసేపూ మౌనంగా కూర్చున్న విశ్వం ఈసారందుకున్నాడు. "మళ్ళీ మీ స్కూలు దగ్గరే బీటు వేస్తాంలెండి" అంటూ.

"ఇక మీ బీటు మర్యాదగా ఉండదండోయ్!" నవ్వుతూ జవాబిచ్చింది అరవింద. "అన్నట్టు ఇంతవరకూ అడగనేలేదు - కేవలం నన్ను కలుసుకోడానికే వచ్చావా నువ్వు? ఎక్కడుంటున్నట్టూ?" అంది రాజునుద్దేశించి.

"ఇక్కడే నేను స్టడీస్ సాగిస్తే మనం సన్నిహితంగా ఉండటానికి వీలవుతుందికదా ని. ఎలాగో నాన్నగారి నొప్పించి ఎం. ఏ. ...వియస్‌లో చేరాను. విశ్వంగాడి రూములో ...కాం!"

అరవింద మనసు ద్రవించింది. విడి...యిన జీవితాల నొక్కటి చేయడానికి ...కణం కట్టుకుని, ఇంత దూరం చదువు ...ష పెట్టుకుని వచ్చాడు తన "అన్నయ్య!" ...ఊహ ఆమెకి అంతులేని తృప్తినిచ్చింది. ...యితే అడ్రసివ్వు. వచ్చే వారం మళ్ళీ ...రూముకి వస్తాను. ఏ సంగతీ తెలుసుకో...నికి."

"నాన్నగారి యడ్రసిస్తాను; నువ్వుకూడా ...క ఉత్తరం రాయకూడదూ" అన్నాడు ...జు.

అరవింద సిగ్గుతో తల వంచుకుంది. ...ద్దులే అన్నాయ్! ఏం రాయాలో తెలీ...ప్పుడు. అవకతవకగా రాసే నవ్వుతా...మో! నువ్వే రాయి. సరిపోతుంది."

"ఇక వెళ్దామా అరూ! చాలాసేపైంది ...చ్చి. ఇప్పుడు పోతే బస్సందుకోవచ్చు ...నం" అరుణ మెల్లిగా అంది.

"ఎలాగయితేనేం? నోరు విప్పారు...ండి. మా గొడవల్లో పడి మీతో ఏం ...ట్లాడనే లేదు. క్షమించండి" అన్నాడు ...జు అరుణతో - స్నేహపూర్వకంగా.

"ఇంక మేమెక్కడ కనిపిస్తాం? పరిచ...స్తులు ఒక గంటలో అన్నా చెల్లెళ్ళయి...మారు. కోతికి కొబ్బరికాయ దొరికిన...యింది అరవింద పని. కానీ, కానీ" అంది ...రుణ. ఆమె ముఖంలోని ఎఱుపుదనం ...యమై. ఎంతో స్వచ్ఛంగా, ప్రఫుల్లంగా ...ంది.

గలగల నవ్వుతూ అందరూ లేచి గేటు...పు నడిచారు.

## 5

వెయ్యి ఆలోచనలతో ఇల్లు చేరింది ...రవింద. దేవుడి గదిలో తల్లి సంజ దీపం ...లిగిస్తున్నట్టుంది. అగరువత్తుల వాసన - ...ల సుగంధం - చందన పరిమళం - అదంతా ...వుడి వాసన కాబోలు; సన్న సన్నగా తేలి తేలి హాల్లోకి వస్తూంది. చేతులూ కాళ్ళూ కడుక్కుని నిశ్శబ్దంగా దేవుడి గదిలోకి వెళ్ళింది అరవింద.

మౌనంగా తల్లి అందించిన హారతి పుచ్చుకుంది. రోజులాగా మనస్సు దేవుడియందు లగ్నం కాలేదు. తల్లి ముఖం వంక చూస్తూ అక్కడే నిలబడిపోయింది. నలభయ్యేళ్ళు కూడా నిండని ఆవిడ ముఖంలో ప్రౌఢత్వం లేదు. వృద్ధురాలి ముఖంలోని వైరాగ్యం, నిర్లిప్తత కనిపిస్తున్నాయి. దేవుని విగ్రహాలమీదనే దృష్టి నిలిపి మౌనంగా శ్లోకాలు పఠించుకుంటున్న ఇందిరమ్మ వంక ఒక క్షణం చూసి, అక్కడ నుండి వచ్చేసి, పెరట్లో నూతి చప్టామీద కూర్చుని ఆకాశంవంక చూడసాగింది అరవింద.

"కోర్టి కావాలని ఎందుకీ ఒంటరితనం తెచ్చుకుంది అమ్మ? భారతదేశంలోని స్త్రీలు మహా దుఃఖాలనే నిశ్శబ్దంగా భరిస్తారని ఎన్నో పుస్తకాల్లో చదివింది తను. అటువంటి గడ్డమీద పుట్టికూడా - నాన్నగారు చేసిన పనికి క్షమించలేకపోయిందా? లేదు. ఆవేశంలో వచ్చేసినా తరువాత చాలా బాధపడి ఉంటుంది. లేకపోతే ఎప్పుడూ అంత విషాదం ఎందుకు కనిపిస్తుంది ఆవిడలో? సృష్టిలో వున్న అహంకారమంతా ఒక్క స్త్రీలోనే యిమిడ్చినట్లున్నాడు భగవంతుడు. అహం చెలరేగినప్పుడు ఒక్క పురుషుణ్ణే కాదు, సమస్త ప్రపంచాన్నికూడా ధిక్కరించగలదు కాబోలు ఆడది అనుకుంది" ఆమె.

తన తండ్రి చనిపోలేదనీ, ఎక్కడో జీవించే వున్నాడనీ ఆమెకి తన తాత, అమ్మమ్మల మాటల వలన తెలిసింది గానీ - ఇందిరమ్మ మాత్రం ఏనాడూ నోరు విప్పి ఒక్క మాటకూడా చెప్పలేదు. ఇప్పుడు మబ్బు తెరలన్నీ విడిపోయిన ట్లయిపోయాయి. చిన్నప్పటినుండీ 'నాన్న' అన్న పదంపై ఆమెకున్న మమకారమంతా ఇప్పుడు కట్టలు తెంచుకొని బయటపడింది. తమ ఇంటి పెద్ద, ప్రేమపూరితుడు, సర్వాధికారి అయిన నాన్న వున్నాడు. సుఖ దుఃఖాల్లో ఆదుకోటానికి, వంశాన్ని నిలబెట్టటానికి అన్నయ్య వున్నాడు.

"కాఫీ తను చేసిందేమిటి ? అమ్మకి తెలియకుండా అన్నయ్యను కలుసుకుంది నాన్నను కలుసుకోబోతూంది. ఒక వే అమ్మ కి సంగతి తెలిస్తే - తనని కూ విడిచిపెట్టేస్తుందా ?" అరవింద గుండెలు ఈ వూహతో గుబగుబలాడేయి. ఈ సంగ తల్లి దగ్గర ప్రస్తావించి "ఇలా ఎందుకు జ గిందమ్మా ?" అని అడిగే ధైర్యం ఆమె లేదు.

నాన్నగారికి గట్టిగా చెప్పాలి. "అమ్మ నువ్వే ఎలాగో నచ్చజెప్పు నాన్నా ?" అ

"నాన్నా, నాన్నా !" అని మెల్లిగా రెం సార్లు నోట్లోనే అనుకుంది. మళ్ళీ వులిక్కి పడి అటూ యిటూ చూసింది, ఎవ్వర లేరు.

కాసేపయాక పనివాడు వచ్చాడు. బోర్ విటా తాగుతారా అని అమ్మగారన్నారండి అంటూ.

"తాగుతానని చెప్పు" అంది అరవిం

* * *

నాలుగు రోజుల్నుండీ అరవింద ము వంగా వుండటం, మాటిమాటికి పరధ్యానం పడిపోతూండటం గమనించింది ఇందిరమ్మ

"ఎందుకలా వుంటున్నావు ? ఒంట్లో బావుండటంలేదా ?" అని ఒకటి రెండు ర్లడిగింది.

"లేదమ్మా ! బాగానే వున్నానే" అంట నవ్వేసింది అరవింద. కానీ ఆమె కళ్ళల్లో కదలాడిన జంకు నీడలు ఇందిరమ్మ దృ నుండి తప్పించుకోలేకపోయాయి.

"ఎవరినన్నా ప్రేమించిందేమో! ఇప్ప పిల్లలు సరిగ్గా ఏదీ బయటపెట్ట ర మనసులో దాచుకుని కుమిలిపోవడం. తరువాత పీకలదాకా తెచ్చుకోవడం పీ కలవాటే. యోగ్యుడయిన వాడయితే నా మాత్రం ఏం అభ్యంతరం వుంటుంది ? బా కనిపెట్టి చూడాలి" అని నిర్ణయించుకు దామె.

అరవింద ఎదురుచూస్తూన్న రోజు రా వచ్చింది. ఆమె వెళ్లనవసరం లేకుండా రాజు దార్లో కనపడి, నాన్నగారు మర్నా వస్తున్నారన్న శుభవార్త నందజేశాడు. అది చెవిన వేసుకుని, తడబడే అడుగులతో ఇంటికి చేరింది అరవింద. ఏదో చెయ్యరాని పని చేసినట్టు సాధ్యమయినంతగా తల్లి కంట పడకుండానే గడిపింది ఆ రోజంతా. తల్లివంక సూటిగా చూడలేకపోవడం వల్ల - ఆవిడ తాలూకు అనుమానాస్పదమయిన దృక్కులు అరవింద కంటపడే అవకాశం లేకపోయింది.

మర్నాటి సాయంత్రం, స్కూలునుండి వచ్చి బట్టలు మార్చుకుంది. కాఫీ. టిఫిను ముగించి కాసేపు అటూ యిటూ తిరిగింది. ఒక గంట గడిచాక పిల్లిలా నడుస్తూ వంట చేసుకుంటున్న తల్లి దగ్గర కొచ్చింది.

"అమ్మా !" అని పిల్చింది.

"వూఁ ?" అన్నది ఇందిరమ్మ.

"ఒకసారి అరుణా వాళ్ళింటికెళ్ళి వస్తానమ్మా." అరుణ దగ్గరకయితే తల్లి అడ్డు చెప్పదని తెలుసామెకు.

కాఫీ, ఇందిరమ్మ ఘటికురాలు. కూతురి కంఠంలోని చిరుకంపనం గమనిస్తూ "ఇప్పుడు వెళ్ళకపోతేనేం ? చీకట్లో మళ్ళా ఒంటరిగా రావడం కష్టం" అంది.

అరవింద గుండె ఝల్లుమన్నది. ఈ సమాధానం వూహించలేదామె. దుఃఖం ఉబికి వచ్చింది. ఏంచెయ్యను భగవాన్ !" అనుకుంది. మళ్ళీ అడిగితేగొంతుకలోని జీర బయటపడిపోతుందన్న భయంతో గబగబ గదిలోకి వెళ్ళి, టేబిల్ మీద వాలిపోయి కుర్చీలో కూర్చుంది.

గుండెలనిండా ఆశలు నింపుకుని, కన్న తండ్రిని చూడాలని - ఈ క్షణంకోసం ఆత్రంగా నిరీక్షించిం... కానీ, తన ప్రయత్నమంతా వ్యర్ధమయిపోయింది. ఏమనుకుంటారో నాన్నగారు ? అమ్మలాగే తానుకూడా మనసు మార్చుకుందని దురభిప్రాయం పడతారేమో !

ఎంత ఆపుకుందామన్నా ఆగక అరవింద కళ్ళనుండి ఒక్కొక్క నీటిబొట్టే రాలి. టేబిల్ మీద టప్‌టప్‌మని పడసాగింది.

కుమార్తె ననుసరించి వంటింటి నుండి వచ్చిన ఇందిరమ్మ - అరవింద పడే అవస్థంతా బాగా గమనించింది. "సందేహం లేదు. ప్రేమలో పడ్డది" అనుకుంది. "సరే వెళ్ళనీ. రేపు మెల్లిగా అడిగితే సరిపోతుంది" అనుకుని "పాపా!" అని పిల్చింది. "పాప" అన్నది అరవింద ముద్దు పేరు.

అరవింద త్రుళ్ళిపడి - గొంతుక సవరించుకుని "ఆఁ—"అని పలికింది.

"సర్లే, వెళతావేమో వెళ్ళిరా. కానీ, తొందరగా వచ్చేయి."
అనేసి ఏమీ ఎరగనట్టు వంటింట్లోకెళ్ళిపోయింది ఇందిరమ్మ.

తత్తరపాటుతో లేచింది అరవింద. తొందరగా తయారయి, బయల్దేరి రిక్షా ఎక్కేసింది. ఆమె వెళ్ళిన అరగంటకల్లా అరుణ "పిల్లా !" అని పిలుస్తూ వచ్చింది.

ఇందిరమ్మ అనుమానం బాగా దృఢపడింది. కానీ పైకి ఏమీ కనబర్చకుండా "దామ్మా ! ఇలా వంటింట్లోకి రా !" అని కేకవేసింది.

అరుణ నేరుగా వంటింట్లోకొచ్చి పీట వాల్చుక్కూర్చుంది. "ఏదండీ మీ బుజ్జిపాప ?" అంటూ.

"మీ ఇంటికే వస్తానని బయలుదేరిందే! అరగంటయింది వెళ్ళికూడా." అన్నది ఇందిరమ్మ వేపుడు ముక్కలు అట్లకాడతో కలుపుతూ యాధాలాపంగా.

గతుక్కుమంది అరుణ. "ఇదేమిటి ? నువ్వు వస్తే ఇద్దరం కలిసి వెళదాం అని చెప్పింది. తాను రావడం కాస్త ఆలస్యం కావడంతోటే ఆత్రం పట్టలేక వెళ్ళిపోయిందా ?" అనుకుంది.

అరుణ ముఖంలో మారిన రంగుల్ని స్పష్టంగా చూసింది ఇందిరమ్మ. "ఏమ్మా ? రాలేదు కదూ ? మీ ఇంటికి ? ఎక్కడికి వెళ్ళి వుంటుందంటావూ ?" అరవిందను గురించి వివరాలు, ప్రాణస్నేహితురాలైన అరుణకు తెలియకుండా ఉండవు. ఆరాలు తీయడానికి మంచి అవకాశం దానంతటదే వచ్చింది.

టైఫాయిడ్ పడిలేచినదానిలా పేలవంగా

నవ్వింది అరుణ: అప్పుడు నవ్వే అవసరం లేకపోయినా.

"అబ్బే! వస్తానని చెప్పిందండి. నేనే పిల్చుకుపోదామని వచ్చాను. దారిలో వస్తూ ఒక ఫ్రెండు ఇంట్లో దూరాను. అందుకే ఆలస్యమయింది. అయితే అరవింద మా ఇంట్లో నాకోసం ఎదురుచూస్తూ వుంటుంది. సరే వస్తా" అంటూ తొందరగా లేవబోయింది. ఇంకాస్సేపక్కడే వుంటే ఆవిడేమడిగేస్తుందోనని హడలు పుట్టిందామెకు.

చిన్నగా నవ్వింది "ఇందిరమ్మ. కూర్చోమ్మా! నాకంతా తెలుసులే, అలా భయపడిపోతావెందుకు? నిన్ను కొన్ని మాటలడుగుదామను కుంటున్నాను. ఉండు, ఇప్పుడే చేతులు కడుక్కు వస్తాను."

"అనుకున్నంతా అయింది దేవుడా! ఈవిడకెలా తెలిసింది చెప్మా ఇదంతా! అయినా ఈ అరవిందకు బుద్ధిలేదు. నన్ను రమ్మని చెప్పి అప్పుడే పోవాలా? అసలు తన మాటల్ని నమ్మిన నాకే బుద్ధిలేదు, మధ్యనేను విక్టిమ్ నయిపోయాను. అయినా నాకేం? నేనెందుకు చెప్తాను? నాకేమీ తెలియదని బొంకేస్తాను." అరవిందపైన గొంతుకవరకూ కోపం వచ్చింది అరుణకు

ఇందిరమ్మ చేతులు పైట చెంగుతో తుడుచుకుంటూ వచ్చి అరుణకెదురుగా కూర్చుంది. మృదువుగానే ప్రారంభించింది. "చూడమ్మా! ఒక్కయీడులో వున్న పిల్లలు మీరిద్దరూ. అందులోనూ యిద్దరిదీ ఒక్కటే ప్రాణం. ఒకరిమనసులోని మాట లింకొకరు చెప్పుకుంటూ వుంటారని నాకు బాగా నమ్మకం. ఎందుకో వారం రోజుల్నుండీ అరవింద అదోలా వుంటూంది. నన్ను చూస్తే చాలు. జంకుతూంది. మునుపు రోజంతా చదువులోనే మునిగి తేలుతూవుండేది. ఇప్పుడలాకాదు. ఒంటరిగాపోయిఎక్కడో కూర్చుంటుంది. అన్యమనస్కంగా ఉంటుంది. ఆ పరధ్యానానికి కారణమేమిటో నేను తనని అడగలేదనుకో, నీకు తెలిసే ఉంటుంది...."

మధ్యలోనే "నాకెలా తెలుస్తుందీ? నాతో ఏమీ చెప్పలేదే అరవింద?" అంది అరుణ దొంగతనం చేసినట్టు తలవంచుకుని.

"నువ్వు నన్ను మభ్యపెట్టే లాభం లేదు. నేనేమన్నా అనుకుంటానేమో నన్న భయం నీ కక్కర్లేదు. చెప్పుతల్లీ! వయసులో పిల్లలకి అది సహజమే. పాప ఎవరినన్నా యిష్టపడిందా?" ప్రేమించిందా అని అడగడానికి ఇందిరమ్మలోని పెద్దరికం అడ్డు వచ్చింది.

అరుణ వూహాలన్నీ తారుమారయిపోగా తేలిగ్గా నిట్టూరుస్తూ "హారి భగవాన్ ఇదా ఆవిడ అనుమానం?" అనుకుంది. ఈసారి ఆమె నవ్వులోకి కాస్త జీవం వచ్చింది. "అరవింద సంగతి మీకుతెలీదూ? తను అటువంటి విషయాల్లో యిరుక్కోలేదని బల్లగుద్ది చెబుతాను. మీకా భయం అనవసరం." అంది నిజంగా బల్లగుద్ది చెపేస్తున్నట్టు.

ఇందిరమ్మకు చాలా నిస్పృహ కలిగింది "నేననుకున్న నిజంకాదూ! అయితే పాప ఎందుకంత దిగులుగా వుంటూంది?" స్వగతం చెప్పుకుంటున్నట్టు గొణుక్కుంది.

"మీరొకసారి అడిగి చూడలేకపోయారా? ఏమి చెప్పేదో!" ఉపాయం సూచించింది అరుణ.

"నన్ను చూస్తూనే భయపడుతోంది తల్లి. ఇక అడిగితే ఏడుస్తుందేమోకూడా! ఇంటిక గదిలో కూర్చుని వూరికే కన్నీళ్ళు కార్చింది. ఏ విషయంలో నబ్బా ఇంతగా బేలయిపోతుంది? ఏమీ అర్థంకాకుండా వుంది." అంటూ ఆలోచనలో పడిపోయిందావిడ.

ఆవిడ ధోరణి చూస్తుంటే అరుణకు ఓ విధమయిన పిచ్చి ధైర్యం వచ్చింది.

"నాకు కొద్దిగా తెలుసు ననుకోండి. అయినా" అంటూ నసిగింది. ఇందిరమ్మ ఆత్రతగా చూసింది.

"అయినా....మీరు అరవింద నేమన్నా కొప్పడినా తిట్టినా — మళ్ళీ దానికి కారకురాల్ని నేనే కావడం బావుండదు. మీరూ కాదూ కూడదని పట్టుబడితే ఏదో నాకు తెలిసింది చెబుతానను కోండి. అయినా మీరీ విషయంలో అరవింద నేమీ అడగనని మాటిస్తే నాకు ధైర్యంగా వుంటుంది" అంది చమత్కారంగా ఆ పిల్ల.

అరుణ ఎదుట ఇందిరమ్మే చిన్నదయింది. ఆ విషయం దేనికి చెందినదోనని ఆమె మనసు కొట్టుకులాడిపోయింది. "ఏమీ అడగనులే. చెప్పు" అన్నది.

అరుణ కాసేపు ఆలోచించుకుని, మధ్య మధ్య ఆగుతూ....తామందరూ హైదరాబాదు ఎక్స్‌కర్షన్‌కు వెళ్ళిన దగ్గరనుండీ మొన్నమొన్నటివరకూ జరిగినదంతా పూసగుచ్చినట్టు చెప్పింది.

చెప్పి - చివరి మాటగా అంది: "మీరేమని మందలిస్తారోనని అరవింద భయపడుతోంది. పరిస్థితులన్నీ ఇలా వచ్చినందుకు ఏం చెయ్యాలో తోచడంలేదు తనకి. వాళ్ళ నాన్నగారికీ, అన్నయ్యకీ సన్నిహితంగా ఉండాలన్న ఆకాంక్ష మాత్రం తనలో బాగా పెరిగిపోయి ఉంది. చాలా డీలా పడిపోయి ఉంది ప్రస్తుతం...."

గుండె నరకేత్తో పట్టుకుని అంతా విన్న ఇందిరమ్మ నోటమాట పెగల్లేదు. తండ్రీ కూతుళ్ళు ఒకరికోసం ఒకరెలా తపించారో, వాళ్ళని కలపడానికి రాజా ఎలా కృషి చేశాడో అంతా నిశ్శబ్దంగా విన్నదావిడ. గడచిన గాధలన్నీ కళ్ళముందు గిరగిరా తిరిగాయి.

ఎన్ని సంవత్సరాలో కాలగర్భంలోకలిసిపోయాయి! జంట వేరయ్యాక, ఏ పిట్ట ఏ గూటిలో వుందో ఎవరికీ తెలియదు. అహంభావంతో ఏమి సాధించింది తాను! శిధిలమయిపోయిన భర్త మనసునూ మాతృవిహీనుడయిన ఒక ఆరేళ్ళ పిల్లాణ్ణీ చూసి ఆనాడు సమాధాన పర్చుకోలేకపోయింది. తన జీవితాన్నింకెవరో పంచుకున్నారన్న కసితో పారిపోయి వచ్చేసింది. ఇప్పుడెక్కడుందా అహం? పొంగే రక్తం అంతా చల్లారిపోయింది. కోపం, నవ్వూ అన్నీ మరిచి—ఒక్క దుఃఖాన్ని మాత్రం పౌరుషపు పొరలకింద దాచి పెట్టింది. చివరికి జరిగిన దేమిటీ? తేరుకుని చివాలున అడిగింది. "ఆ అబ్బాయి ఎలా వున్నాడూ?"

యౌవన కాంతిలో మెరిసే ఒక యువకు డెలావున్నాడని అడిగితే—కన్నెపిల్ల ఏమి జవాబు చెబుతుంది ?

అరుణ తలవంచుకుని అంది. "బాగానే వున్నారు. ఎర్రటి ఛాయ. బాగా పొడగరి."

"వాళ్ళప్పుడున్న అడ్రసు నీకు తెలుసు కదూ ! నన్నక్కడికోసారి తీసికెళ్ళగలవా అమ్మా !" అంది ఇందిరమ్మ.

ఆమె ముఖంలోని గాంభీర్యం చూసి అరుణ భయపడింది. "వద్దండీ. మీ రేమన్నా మందలిస్తే అరవింద ఏడుస్తుంది. నన్ను తిడతుందండీ. ఎవరితో చెప్పనని ఒట్టేశాను !"

తన ఓటమిని ఆ చిన్నపిల్ల ఎదుట ఒప్పుకోడానికి సిగ్గేసింది ఇందిరమ్మకు. చీర మార్చుకోడానికి గదిలోకి వెళుతూ "ఛ-నేనేమీ తిట్టనమ్మా ! వాళ్ళందర్నీ తీసుకొద్దాం మనింటికి. ఇప్పు డెందుకు తగవులు" అంది.

* * *

అరుణ తన ఇంటికి వెళ్ళిందని తెలుసుకున్న అరవింద దిగాలుగానే రూముని చేరుకున్నా. తండ్రి పక్కన ఒదిగి కూర్చున్నాక-చిన్నపిల్లయిపోయింది. అంతా మర్చిపోయింది. ఎన్నో ఏళ్ళనుండి కలిసి వున్నట్టు కబుర్లు చెప్పుకుంటున్నవాళ్ళకి — ఇందిరమ్మ, అరుణలు వచ్చి అంతరాయం కలిగించారు.

ఎక్కడో పుట్టి, ఏ చోటనో పెరిగి — విడి విడిగా ప్రవహించిన మూడు విభిన్న స్రవంతుల కలయికతో విశ్వం రూము ప్రయాగ అయ్యింది.

***


ఆంధ్ర మహాజనులకు దీపావళి శుభాకాంక్షలతో!

గౌతమి పిక్చర్స్ వారు సమర్పించు

శరవేగముతో తయారగుచున్న మహత్తర అపరాధ పరిశోధక చిత్రరాజము

నటులు :

* శ్రీ యన్. టి. రామారావు,
* సత్యనారాయణ,
* పద్మనాభం,
* మిక్కిలినేని,

సంగీతం : ఘంటసాల



నటీమణులు :

* శ్రీమతి సావిత్రి,
* అంజలీదేవి,
* గీతాంజలి

దర్శకత్వం : దాదామిరాసి

నిర్మాత : నర్రా రామబ్రహ్మం

ప్రముఖ తారాగణంతో వెంటనే ప్రదర్శనకు సిద్ధముగానున్న చిత్రములు :

రాష్ట్రపతి రజత పతకము ననుమతి పొందిన చిత్రరాజము : "మహామంత్రి తిమ్మరుసు"

"వీలునామా", "ఆటబొమ్మలు", "శ్రీ సింహాచలక్షేత్ర మహిమ", "ఇంటిగుట్టు", "వీరపాండ్య కట్టబ్రహ్మన్న", "బాగ్దాద్ గజదొంగ", "వేగుచుక్క", "శ్రీవల్లీ కళ్యాణం", "కాలాంతకుడు", "మామకుతగ్గ అల్లుడు", "మూఢ నమ్మకాలు" మొ॥